రేవంత్ వ్యాఖ్యలు గర్హనీయం

మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌పై చేసిన వ్యాఖ్యల పట్ల మాజీ మంత్రి హరీశ్‌రావు ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి తీరు వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు పోయినట్టుందని ఎద్దేవా చేశారు. డబ్బు సంచులతో ఎమ్మెల్యేకు లంచం ఇవ్వబోతూ పట్టుబడ్డ వ్యక్తి, ఉపాధ్యాయులకు నీతి వచనాలు చెబుతున్నారని విమర్శించారు. సిఎం అయినా అతని తీరు మారలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 30వేల ఉద్యోగ నియామక పత్రాలు కూడా కెసిఆర్ ఇచ్చిన నోటిఫికేషన్ల వల్లే అని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. 2017లో టిఎస్‌పిఎస్‌సి ద్వారా 8,792 టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. గురుకులాల్లో 11వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీతో పాటు 12వేల నాన్ టీచింగ్ పోస్టులకు మంజూరు చేశామని చెప్పారు. ఇంటర్ కాలేజీల్లో 3,096, టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో 520 మందిని భర్తీ చేశామని చెప్పారు. మొత్తం పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో 1.60 లక్షల ఉద్యోగాలిచ్చామని స్పష్టం చేశారు.

టీచర్లే తెలంగాణ వారధులు

- రాష్ట్ర పునర్నిర్మాణంలో బడుల పాత్ర కీలకం
- డిఎస్‌సిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు కుట్ర
- అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ : సిఎం రేవంత్

ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

డిఎస్‌సి విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. బుధవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డిఎస్‌సి విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో సిఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు.

నిరుపేదలు బంగారం అమ్మి ప్రయివేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సిఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యా యులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. "తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, ఐఎఎస్, ఐపిఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సిఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా?" అని ప్రశ్నించారు.

"ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే.. ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచిం చండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేం దుకు మీరు కృషిచేయండి.

స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేం దుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బడ్జెట్ లో రూ.25వేల కోట్లు కేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నాం" అన్నారు.

65 రోజుల్లోనే డిఎస్‌సి ప్రక్రియ పూర్తిచేశాం..

"ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక ప్రక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేశాం" అని వివరించారు.

"రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డిఎస్‌సి నోటిఫికేషన్ అడ్డుకోవాలని ప్రతిపక్షాలు యత్నించాయి. కేసులు వేసి డిఎస్‌సి నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డిఎస్‌సి విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లల్లో కారం పెట్టుకొంటారు. ఎంపిగా కవిత ఓడిపోగానే కెసిఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కుమార్తెకు మాత్రం 6 నెలల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల మేలు కోసం విశ్రాంతి తీసుకోకుండా శ్రమిస్తున్నాం. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలి. తెలంగాణ సమాజంపై బిఆర్ఎస్‌కు ఎందుకంత కోపం? ఏడు లోక్‌సభ స్థానాల్లో బిఆర్ఎస్‌కు డిపాజిట్లు పోయాయి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మా ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆర్ఎస్ అంటోంది.. ఇది న్యాయమా? బీఆర్ఎస్‌కు అధికారం రాదు.. తెలంగాణ ప్రజలు ఇవ్వరు అని తెలిపారు.

ఒలింపిక్స్‌లో పతకాలు రావడంలేదెందుకు?

"విద్యార్థులకు సాంకేతిక శిక్షణ ఇచ్చి.. ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తాం. రాష్ట్రంలో ఏటా 1.10లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ పట్టాలు పొందుతున్నారు. నైపుణ్యాలు పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ప్రారభించాం. స్కిల్ వర్సిటీ ద్వారా సాంకేతిక నైపుణ్యం అందిస్తున్నాం.

ఒలింపిక్స్ వేదికల్లో దేశం పరిస్థితి ఏంటో చూశాం. నాలుగు కోట్ల జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే.. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బాని సలయ్యారు. వ్యసనాలకు బానిసలై.. యువత తప్పుదోవ పడుతున్నారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు బంగారు పతకాలు రావాలి" అని పిలుపునిచ్చారు.

ఫార్మసీ విద్యార్థులకు వెసులుబాటు

- స్లాట్ తేదీలతో సంబంధం లేకుండా ఫార్మసీ కౌన్సిల్లో రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బి ఫార్మసీ విద్యార్థులకు తెలంగాణ ఫార్మసీ బోర్డు ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 దరఖాస్తు చేసుకునేందుకు తెలంగాణ ఫార్మసీ మండలి పలు వెసులుబాటు కల్పించింది. అత్యవసర దృష్ట్యా స్లాట్ తేదీలతో సంబంధం లేకుండా తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ కార్యాలయాన్ని సందర్శించే అవకాశం కల్పించడంతోపాటు ఒరిజినల్ డిగ్రీ (ఓడి) సర్టిఫికెట్‌కు బదులుగా తాత్కాలిక సర్టిఫికెట్లు ఆమోదం తో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ నిబంధ నల్లో సడలింపు ఇచ్చింది. రిజిస్ట్రేషన్ వెరిఫికేషన్లు ఒకటి రెండు రోజుల్లో మాత్రమే పూర్తి చేస్తామని, అత్య వసర దృష్ట్యా వెంటనే వాస్తవికత నిర్ధారణ నివేదికలను జారీ చేయాల్సిందిగా ఫార్మసీ కౌన్సిల్ జెఎన్‌టియుహెచ్‌ని అభ్యర్థించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 165 బి ఫార్మసీ కళాశాలల్లో 2020-2024లో ఫార్మసి ఉత్తీర్ణులైన సుమారు 8 వేల మందికి పైగా విద్యార్థులకు ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునే అవకాశం కలిగింది.

ఫోన్‌పేతో ఐసిఐసిఐ బ్యాంక్ ఒప్పందం

ప్రజాశక్తి - హైదరాబాద్

యుపిఐలో తక్షణ రుణం జారీ కోసం ఫోన్‌పేతో భాగస్వామ్యం కుదర్చుకున్నట్లు ఐసిఐసిఐ బ్యాంక్ తెలిపింది. దీనిలో భాగంగా లక్షలాది మంది ఐసిఐసిఐ బ్యాంక్ ప్రీ అప్రూవ్డ్ రుణ ఖాతాదారులు ఫోన్ పే యాప్‌లో షార్ట్ టర్మ్ రుణాలను పొందవచ్చని పేర్కొంది. యుపిఐలో రూ.రెండు లక్షల వరకు రుణాన్ని 45 రోజుల తిరిగి చెల్లింపు విధానం తో తీసుకోవచ్చని ఐసిఐసిఐ బ్యాంక్ ప్రొడక్ట్ హెడ్ నీరజ్ త్రాయి షావాలా పేర్కొన్నారు. పండుగ సీజన్‌లో చెల్లింపుల కోసం ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు.

మలబార్ గోల్డ్‌లో దీపావళి ఆఫర్లు

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రముఖ అభరణాల విక్రయ రిటైల్ చెయిన్ మలబార్ గోల్డ్ అండ్ డైమాండ్ దీపావళి సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను ప్రవేశపెట్టినట్లు తెలిపింది. నవంబర్ 3వ తేదీ వరకు వినియోగదారులు చేసే ప్రతి రూ.50,000 విలువైన కొనుగోళ్లపై 200 మిల్లీ గ్రాముల పసిడి నాణెం పొందే అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొంది. అన్‌కట్, పోల్కీ అభరణాలపై 300 మిల్లీ గ్రాములు, వజ్రాభరణాల కొనుగోలుపై 400 మిల్లీ గ్రాముల బంగారం నాణేన్ని ఉచితంగా పొందవచ్చని మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎంపి అహమ్మద్ పేర్కొన్నారు.

న్యాయ కమిషన్ నివేదిక తర్వాతే ఎస్‌సి వర్గీకరణపై నోటిఫికేషన్లు

- కమిషన్ రిపోర్ట్ సమర్పణకు గడువు 60 రోజులు
- 60 రోజుల్లో బిసి సామాజిక, ఆర్థిక కుల సర్వే పూర్తి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సమీక్షలో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్‌సి కులాల వర్గీకరణ అమలుకు ఏకసభ్య న్యాయ కమిషన్ నియామకం వెంటనే చేపట్టడంతో పాటు 60 రోజుల్లోనే కమిషన్ నివేదిక సమర్పించేలా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏకసభ్య న్యాయ కమిషన్ నివేదిక సమర్పించిన అనంతరం దానికి అనుగుణంగా రాష్ట్రంలో నూతన నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎస్‌సి వర్గీకరణ అమలు, బిసి సామాజిక, ఆర్థిక కుల సర్వేపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌సి వర్గీకరణపై తమకు అందిన వినతులు, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో వర్గీకరణ అమలవుతున్న తీరు, హర్యానాలో తీసుకుంటున్న చర్యలను ఎస్‌సి వర్గీకరణకు సంబంధించిన మంత్రివర్గ ఉప సంఘంలోని సభ్యులైన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ సమావేశంలో వివరించారు. ఎటువంటి న్యాయపర మైన ఇబ్బందులు ఎదురవకుండా హైకోర్టు మాజీ న్యాయ మూర్తితో కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ కమిషన్ 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని గడువు నిర్దేశిం చారు. ఎస్‌సి జనాభా లెక్కలకు సంబంధించి 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఏక సభ్య కమిషన్‌కు అవసరమైన సమాచారాన్ని అన్ని విభాగాల నుంచి అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఎస్‌ను అందజేశారు. రాష్ట్రంలో వర్గీకరణ అమలు, కులాల రీగ్రూపింగ్‌కు సంబంధించి ఇప్పటికే మంత్రివర్గ ఉప సంఘానికి అందిన వినతులపైనా సమావేశంలో విశ్లేషించారు. వాటన్నింటిని ఏక సభ్య కమిషన్‌కు అందజేయాలని నిర్ణయించారు. ఏక సభ్య న్యాయ కమిషన్ క్షేత్ర స్థాయి నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఉమ్మడి పది జిల్లాల్లో ఒక్కో రోజు పర్యటించేందుకు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

తక్షణమే రంగంలోకి దిగండి....

తెలంగాణలో బిసి సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. బిసి సామాజిక, ఆర్థిక కుల సర్వేపై బిహార్, కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాలు అనుసరించిన విధానాలను అధికారులు వివరించారు. బిసి సామాజిక, ఆర్థిక కుల సర్వే చేపట్టేందుకు అవసరమైన యంత్రాంగం తమ వద్ద లేనందున, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఓ నిర్ణయం తీసుకోవాలని బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బిసి కమిషన్ ఛైర్మన్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రణాళిక విభాగాన్ని అందుకు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బిసి కమిషన్‌కు.. రాష్ట్ర ప్రణాళిక విభాగానికి సమన్వయకర్తగా ఓ సీనియర్ ఐఎఎస్ అధికారిని నియమించాలని సిఎం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. 60 రోజుల్లోనే సామాజిక, ఆర్థిక సర్వే పూర్తి చేయాలని డిసెంబరు తొమ్మిది లోపే నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సర్వే పూర్తయితే వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళ్లొచ్చని సిఎం అన్నారు.

సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి శేషాద్రి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి, ముఖ్యమంత్రి కార్యదర్శులు మాణిక్ రాజ్, షానవాజ్ ఖాసీం, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనవరి నుంచి రేషన్‌లో సన్న బియ్యం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ధాన్యం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కోమటిరెడ్డి

వచ్చే జనవరి నుంచి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినందున సన్నాల సాగును ప్రోత్సహిస్తున్నట్లు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోనే మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావి వద్ద మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం డబ్బులను మూడ్రోజుల్లోనే రైతుల బ్యాంకు అకౌంట్లలో జమ చేస్తామని చెప్పారు. నల్లగొండ జిల్లాలో గత సీజన్‌లోనూ ధాన్యం కొనుగోళ్ల తర్వాత మూడ్రోజుల్లోనే చెల్లింపులు చేసినట్టు గుర్తు చేశారు. వానాకాలం ధాన్యానికి సంబంధించి రైతులకు ఏవైనా ఇబ్బందులు ఏర్పడినా.. చెల్లింపులు ఆలస్యమైనా జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించిందని చెప్పారు. గ్రేడ్-ఏ ధాన్యానికి క్వింటాలుకు రూ.2320 మద్దతు ధర, సాధారణ రకానికి రూ.2320 ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 53శాతం సన్నాలు పండుతున్నాయని, మిల్లర్లు సన్న బియ్యంతో పాటు దొడ్డ రకం ధాన్యాన్ని కూడా ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు.

పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వాలి

- సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యులు పిపి వావా
- జిహెచ్ఎంసి కార్యాలయంలో సమీక్ష

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు, సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వాలని సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి వావా అన్నారు. హైదరాబాద్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట, ఆయా విభాగాల అధికారులు, వాల్మీకి అసోసియేషన్ ప్రతినిధుల తో సమావేశమై పారిశుధ్య కార్మికుల సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వాల్మీకి అసోసియేషన్ ప్రతినిధులు కమిషన్ సభ్యుల దృష్టికి తీసు కొచ్చారు. అలాగే పారిశుధ్య కార్మికులకు అమలవుతున్న పథకాలు, కార్యక్రమాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డా. పిపి వావా మాట్లాడుతూ.. అపరిశుభ్ర వాతావరణంలో విధులు నిర్వర్తించే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు, వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలన్నారు. క్రమం తప్పకుండా వారికి ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ, వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కనీస వేతనాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సఫాయి కర్మచారీల సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మాన్యువల్ స్కావెంజర్ నిషేధ చట్టం గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. వారి పునరావాసానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదులన్నింటిపై చర్యలు తీసుకుంటామని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి అన్నారు. వాల్మీకి అసోసియేషన్ ప్రతినిధులు ప్రతి బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సమస్యలపై లిఖిత పూర్వకంగా తెలియజేయాలని సూచించారు. మాన్యువల్ స్కావెంజర్స్ ఎక్కడా లేరని, మాన్యువల్ స్కావెంజర్స్ నిషేధ చట్టం పకడ్బందీగా అమలవుతోందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, పారిశుధ్య కార్మికుల సేవలను వినియోగించు కుంటున్నామన్నారు. మహిళా కార్మికుల సంక్షేమానికి పలు చర్యలు తీసుకుంటున్నామని, జిహెచ్ఎంసి పారిశుధ్య విభాగంలో అధికంగా మహిళలు పని చేస్తున్నందున వారి భద్రత కోసం కమిటీ (ఐసిసి)లను ఏర్పాటు చేశామని జీహెచ్ఎంసీ కమిషనర్ చెప్పారు. శానిటేషన్ కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్‌తోపాటు హెల్త్ క్యాంప్స్‌ను సభ్యులు సూచించిన విధంగా ప్రతి మూడు నెలలకోసారి నిర్వహిస్తున్నామని వివరించారు. హాజరును పారదర్శకంగా నిర్వహిస్తూ వేతనాలను ప్రతినెలా 1న బ్యాంకు ఖాతాలో వేస్తున్నట్టు తెలిపారు. పాలసీ ఇష్యూ కావడంతో ప్రభుత్వానికి నివేదిక పంపుతామని కమిషన్ సభ్యులు వావాకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమిషన్ సలహాదారులు వీరేంద్రనాథ్, అడిషనల్ కమిషనర్‌లు రఘు ప్రసాద్, పంకజ, నళిని, పద్మావతి, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ చౌహాన్ రవికిరణ్, ఉపేందర్ రెడ్డి, వెంకన్న, వాల్మీకి అసోసియేషన్ ప్రతినిధులు, శానిటేషన్ వర్కర్లు పాల్గొన్నారు.

శాసనమండలిలో చీఫ్‌విప్‌గా 'పట్నం' బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర శాసన మండలిలో చీఫ్‌విప్‌గా డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, ప్రకాష్‌గౌడ్, ఈర్లపల్లి శంకర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు కోదండరాం, హాజరయ్యారు.

In the court of the Hon'ble VIII th Addl District judge at Vijayawada
M.V.O.P No: 440/2022
Between:-
1) Inturi Anjani Devi and 3 others. ....Petitioners
And
Yadavalli Madhan Mohan, and 2 others . ...Respondents.
To, R1: Yadavalli Madan mohan, S/o Hindu aged 25 years driver of crime vehicle bearing No. TS O8 FK1800, R/o D.No.1-99, Gudem Road, Poranki (V) Penamaluru Mandal, Krishna dt.
R2: Vanka Sarat Kumar, S/o V.Parandhamaih, Hindu aged 40 years, owner of crimed vehicle Bearing No.TS O8 FK1800, R/o bhavyas Tulasivanam Ground floor, G-block, Usha Mullapudi Hospital Road, Kukatpally, Medchal dt, T.S-500055.
పై నెంబరు కోర్టులోని యం.వి.ఒ.పి పిటీషన్ నందు ఆర్-1, ఆర్-2లు అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.29-10-2024నకు వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గాని, లేక మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల అభ్యంతరములు తెలియజేయగలరు. లేనిచో మీ పరోక్షంగా కోర్టువారు తీర్మానం చేయుదురు అని ఇందు మూలంగా తెలియచేయడమైనది.
శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా తేది. 29-10-2024
ఇట్లు
ఐ.ప్రణవ ప్రకాష్, న్యాయవాది,
కన్నావారి వీధి, గవర్నరు పేట
విజయవాడ-2. ఫోన్:9246478897

In the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 247/2013
Between:
M/s. Shriram Chits Pvt. Ltd., Kakinada Branch, Rep. by its Divisional Manager / G.P.A. Holder ...Disputant
AND
Lingam Sirisha and Others ...Opponents
Opp-1: Lingam Sirisha, W/o. Satish Babu Patel, age 28 years, D.No. 8-3-225/A/72, Yadagiri Nagar, Hyderabad, Telangana State.
Opp-2: Lingam Satish Babu Patel, S/o. Mathaiah, age 35 years, Police Constable, No. 208, 1st Betalian APSP, Yousaf Guda, Hyderabad, Telangana State-45.
Opp-3: Sundiniti Suresh, S/o. Viswanadareddy, age 30 years, Police Constable, No. 632, 1st Betalian APSP, Yousaf Guda, Hyderabad, Telangana State-45.
Opp-4: Daravath Bhemudu, S/o. Magatiya, age 34 years, Police Constable, No-921, 1st Betalian APSP, Yousaf guda, Hyderabaed, Telangana State-45.
Opp-5: Boddukuru Babu, S/o. Ratnam, age 31 years, Police Constable, No.812, 1st Betalian, APSP, Yousaf guda, Hyderabad, Telangana State-45.
...Opponents
డిస్ప్యూటెంట్ కంపెనీ వార్కి రావలసిన బకాయి మొత్తము రూ. 4,10,245/-లు రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్ప్యూట్‌లో 1 టు 5 అపోనెంట్స్ అయిన మీకు పైన తెల్పిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాలు ప్రకారం ఈ పేపరు ప్రకటన నోటీసు ఇవ్వడము జరిగినది. కావున మీరు ది. 16-10-2024వ తేదీన ఉదయం గం॥ 11 లకు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని మీ యొక్క ఆక్షేపణ తెలియజేయవలసినదిగా కోరుచున్నాము. లేనిచో పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
DEPUTY REGISTRAR OF CHITS
KAKINADA

IN THE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE: AT: VIJAYAWADA.
O.S.No. 1099 of 2023.
Between:
Chokkapu Srinivasa Rao ...Plaintiff.
And
Gujjarlapudi Rajeev Babu
S/O Alfred, christian,
Resident D.NO.12-2-717/1/49,
Sapthagiri Nagar, Asifnagar,
Humayun nagar, Hyderabad-28
.... Defendant.
Please take notice that the above suit is filed against you for declaration and permanent injunction and the same is posted on 04/11/2024 for your appearance. Therefore you are hereby directed to appear on 04/11/2024 at 10.30 a.m. either in person or through an Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.
(BY ORDER OF THE HONOURABLE COURT)
T.V.Dasaradha Ramesh
Advocate for Plaintiff
payakapuram
Vijayawada -15
Cell -9966096999.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION), AMALAPURAM
E.P.No.43/2018 IN O.S.No 126/2011
Between:
Erestwhile Andhra Bank, now merged with Union Bank of India, Munganda Branch, Rep. by its Branch Manager .... DHr.
And
1. Kagita Venkata Sanyasi Raju, S/o Venkata Reddy, Hindu, aged 63 yrs, Properitor M/s Bhargavi Industries , Munganda resident of Mamidikuduru.
2. Vedanthan Lakshmi Prasanna W/o Subramanya Prasad, aged 63 yrs, Hindu, Housewife, C/o A.Krishna Reddi, H.No. 5-95/2, Annapurna Colony, Road No. 5, Boduppal, Hyderabad. .... JDrs
NOTICE
Take Notice that in the above mentioned E.P Filed by the DHr bank, inspite of several notices taken to the 2nd JDr herein to above mentioned address are being evaded though residing in the said address and returned un-served. Therefore the Hon'ble Court ordered to serve Sale Notice in the above E.P on you 2nd JDr by this paper publication. Therefore you are here by directed to Appear before the above mentioned Court by yourself personally or through your agent or counsel on the next hearing Dt. 01.11.2024 at 10:30 A.M without fail and file your objections if any, otherwise understand that the matter will be heard ex-parte and further steps will be followed
AMALAPURAM,
Dt. 03.10.2024
V.Nageswararao,
Advocate for DHr,
Palla Venkata Rao Street,
Amalapuram. Ph.No. 99488 82983

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో తెనాలి
ఐ.పి. 25/2022
బిట్వీన్
కావూరి అమ్మారావు .... పిటీషనరు
అండ్
నిశ్శంకర రమాదేవి మరియు వగైరాలు ... రెస్పాండెంట్లు
టు,
నిశ్శంకర తేజస్వి (R3) తండ్రి : లేటు హరిప్రసాద రావు, 576సి, సచివాలయనగర్ కాలనీ, వనస్థలిపురం, గ్రేటర్ హైదరాబాద్‌సిటీ, కె.వి.రంగారెడ్డి జిల్లా, తెలంగాణా రాష్ట్రం.
పై నెంబరు ఐ.పి.లో మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 21-10-2024 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 21-10-2024
ఇట్లు
మాదినేని రామ్‌ప్రసాద్,
పిటీషనరు తరపు న్యాయవాది
తెనాలి.
సెల్ నెం. 9246469755

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE
CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.No. 492 of 2024
IN
O.S.No. 2201 of 2024
Between:
K.Goutham Chand & another ...Petitioners/Plaintiffs
And
C. Vikram & others ...Respondents/Defendants
NOTICE
To
1. C. Vikram, S/o. Late C.Rama Rao Aged. 58 years, Oce: Business
2. Smt. Savithri, D/o Late C.Rama Rao Aged. 55 years, Occ: House Wife
3. C. Ramamma, W/o: Late C.Rama Rao Aged Major, Occ: House Wife
All are R/o. H.No.5-1-559/1, Syed Jung Lane, Troop Bazar, Hyderabad. 500001
Take notice that the plaintiffs have filed the above suit for Mandatory Injunction and also filed LA for not to interfere in schedule property. The Hon'ble Court was pleased to order notice against you and the said O.S.No.2201 of 2024 is posted to 28-10-2024 for your appearance, hence you are hereby directed to be present on 28-10-2024 at 10.30 am. by person or through an Advocate, failing which the matter will be decided on merits.
SCHEDULE OF PROPERTY
All that the part and parcel of the 10 feet road Opposite to/Eastern side to H.No.5-1-559/A, H.No.5-1-559 & H.No. 5-1-559/1 situated at Jambagh, Hyderabad and bounded by: North: 20 Feet Road of Troop Bazar, Syed Jung Lane South: Passage leading to Jamuna Arcade adjacent to Madhukar's property Road/ H.No:5-1-559 East: Property with passage to part of Jamuna Arcade West: Property of Plaintiffs, Defendants, Madhukar's property with H.No.5-1-559, 5-1-559/ H.No:5-1-559, H.No: 5-1-559/1,
// BY ORDER OF THIS COURT //
M.MADHUSUDHAN REDDY,
V.VINOD KUMAR,
Advocates
H.No. 6-14/A, Venus heights Flat No.402, Road No.5, Bhavani Nagar, Dilsukhnagar, Hyderabad.
Mobile : 9848284309

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE:
CITY CIVIL COURT AT : HYDERABAD
O.S.No. 2201 of 2024
Between:
K.Goutham Chand & another ..Plaintiffs
And
C. Vikram & others ..Defendants
NOTICE
To
I. C.Vikram, S/o. Late C. Rama Rao Aged. 58 years, Occ: Business
2. Smt. Savithri, D/o Late C.Rama Rao Aged. 55 years, Occ: House Wife
3. C.Ramamma, W/o: Late C.Rama Rao Aged Major, Occ: House Wife
All are R/o. H.No.5-1-559/1, Syed Jung Lane, Troop Bazar, Hyderabad. 500001
Take notice that the plaintiffs have filed the above suit for Mandatory Injunction. The Hon'ble Court was pleased to order notice against you and the said O.S.No.2201 of 2024 is posted to 28-10-2024 for your appearance, hence you are hereby directed to be present on 28-10-2024 at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.
SCHEDULE OF PROPERTY
All that the part and parcel of the 10 feet road Opposite to/Eastern side to H.No.5-1-559/A, H.No.5-1-559 & H.No.5-1-559/1 situated at Jambagh, Hyderabad and bounded by: North: 20 Feet Road of Troop Bazar, Syed Jung Lane South: Passage leading to Jamuna Arcade adjacent to Madhukar's property Road/ H.No:5-1-559 East: Property with passage to part of Jamuna Arcade West: Property of Plaintiffs, Defendants, Madhukar's property with H.No.5-1-559, 5-1-559/A, H.No:5-1-559, H.No: 5-1-559/1,
// BY ORDER OF THIS COURT //
M.MADHUSUDHAN REDDY, V.VINOD KUMAR,
Advocates
H.No. 6-14/A, Venus heights Flat No.402, Road No.5, Bhavani Nagar, Dilsukhnagar, Hyderabad.
Mobile : 9848284309

మహమ్మద్ సాజిద్‌కు మంత్రి సీతక్క సాయం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ములుగు జాల్లా జాకారం గ్రామానికి చెందిన మహమ్మద్ సాజిద్ ఇటీవల హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న సాజిద్‌కు మంత్రి సీతక్క ప్రభుత్వం తరపున రూ. మూడు లక్షల ఎల్ఒసిని బుధవారం బాధితుని తండ్రి ఎమ్‌డి అంకుష్‌కు హైదరాబాదులోని సచివాలయంలో అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు

వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కోదండరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్‌గా కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బుధవారం హైదరాబాద్‌లోని బిఆర్‌కెఆర్ భవన్‌లో ఆయన లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధి కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. వ్యవసాయ నిపుణులకు, ఆర్థిక శాస్త్రవేత్తలకు, ఎన్జీవో సలహాలు స్వీకరిస్తానని తెలిపారు.

కష్టపడ్డ కార్యకర్తలకు కష్టం కలగనివ్వం

- ముఖాముఖిలో మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పార్టీ అధికారంలోకి తెచ్చేందుకు క్షేత్రస్థాయిలో కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి కష్టం కలగనివ్వకుండా చూసుకుంటామని బిసిసంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తున్నప్పుడు పార్టీ పరంగా కష్టపడ్డ కార్యకర్తల సమస్యలను పరిష్కరించేందుకు ముఖాముఖి కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ముఖాముఖి కార్యక్రమంలో 179 అంశాలపై వినతిపత్రాలు వచ్చాయన్నారు. అందులో రవాణా శాఖకు సంబంధించిన అంశాలు కూడా ఉన్నాయని చెప్పారు. పైలెట్ ప్రాజెక్టుగా రేషన్‌కార్డులు డిజిటల్ కార్యక్రమం కొనసాగుతున్నదన్నారు. ప్రభుత్వం ఇప్పటికే గల్ఫ్ బాధితుల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గల్ఫ్ కార్మికులు చనిపోతే వారి కుటుంబాలకు రూ. ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించామన్నారు. విద్యా, వైద్యం, ఉపాధి రంగాల్లో తమ ప్రభుత్వం ముందుకు పోతున్నదని చెప్పారు. అయినా పది నెలల పాలనను కూడా పూర్తి చేసుకోని సర్కారుపై బిఆర్ఎస్ నేతలు ఎన్నో విమర్శలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం వరద సాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లోనే కాకుండా ఆయా జిల్లా పార్టీ కార్యాలయాల్లో మంత్రులు అందుబాటులో ఉండాలని కోరారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున వారి సమస్యలు చెప్పుకునేందుకు వచ్చారని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు త్వరగా ప్రారంభించాలంటూ ప్రజల నుంచి విజ్ఞాపనలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కార్పొరేషన్ చైర్మన్లు శివసేనారెడ్డి, నూతి శ్రీకాంత్ గౌడ్, జేరిపటి జైపాల్ వివిధ అనుబంధ సంఘాల నేతలు ఉన్నారు.

రాడార్ కేంద్రంతో వినాశనమే

- మిచిగావ్ అనుభవం చెబుతున్నదదే
- దామగుండం పరిరక్షణకు ప్రజాస్వామ్యయుత ఉద్యమం
- మేధావులు, పర్యావరణవేత్తల్లారా కదలిరండి
- వద్దంటూ ట్వీట్ క్యాంపెయిన్‌కు పిలుపు
- దామగుండం పరిరక్షణ సమితి జెఎసి రౌండ్‌టేబుల్‌లో వక్తలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాడార్ కేంద్రం ఏర్పాటుతో వినాశనమే తప్ప తెలంగాణ అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగం ఉండదని పలువురు వక్తలు నొక్కి చెప్పారు. ప్రజలు వద్దని గగ్గోలు పెట్టినా వినకుండా అమెరికాలో మిచిగావ్‌లో ఇదేతరహాలో పెట్టిన కేంద్రాన్ని రెండేండ్లకే మూసేశారని తెలిపారు. ప్రత్యామ్నాయ టెక్నాలజీ అందుబాటులో ఉన్న తర్వాత కూడా ఆ కేంద్రం ఎందుకని ప్రశ్నించారు. దామగుండం పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యయుత ఉద్యమం రూపొందిస్తామని చెప్పారు. హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న అడవి ధ్వంసానికి గురికాబోతున్నా పట్టదా? మేధావుల్లారా.. పర్యావరణవేత్తల్లారా.. ప్రజల్లారా ఉద్యమంలో కలిసి రండి అని పిలుపునిచ్చారు. అవసరమైతే అమరణ నిరాహారదీక్షకు కూడా వెనుకాడబోమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. పచ్చటి అడవిని ధ్వంసం చేసి రాడార్ కేంద్రం ఏర్పాటు చేయొద్దని, రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకునేలా ఆదేశించాలని కోరుతూ రాహుల్‌గాంధీకి, కాంగ్రెస్ అగ్రనేతలకు ట్వీట్లు చేసే క్యాంపెయిన్‌కు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహిళలు, ట్రాన్స్‌జెండర్ల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. పిఒడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి.సంధ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త, డాక్టర్ బాబూరావు మాట్లాడుతూ అణుయుద్ధాల కోసమే రాడార్ కేంద్రమనీ, దీని వల్ల వినాశనమే తప్ప అభివృద్ధి ఉండదని స్పష్టం చేశారు. పర్యావరణ క్లియరెన్స్ రిపోర్టును ఎందుకు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించారు. ఆ కేంద్రం నుంచి వెలువడే ఇఎల్ఎ తరంగాలు అత్యంత ప్రమాదకరమైనవని హెచ్చరించారు. రాడార్ కేంద్రం పెట్టడానికి ఎత్తైన, లోతట్టు ప్రాంతాలతో సంబంధం లేదనీ, పచ్చని అడవిని ఎందుకు ధ్వంసం చేయాలనుకుంటున్నారని నిలదీశారు. ఆ కేంద్రంతో ముమ్మాటికీ భూ, నీటి, వాతావరణ కాలుష్యాలు జరుగుతాయనీ, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు పెరిగే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. దేవాదాయ భూమికి కాపాడాలని ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ నాయకత్వాలను కలిస్తే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కాబట్టి తామేమీ చేయలేమని చెప్పడం అన్యాయమన్నారు. పైగా, స్వామిజీని అని కూడా చూడకుండా దేశద్రోహి, ఇక్కడుండవ్ అంటూ బెదిరింపులకు కొన్ని శక్తులు దిగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సామాజికవేత్త సజయ మాట్లాడుతూ..రాడార్ కేంద్రం అడవిలోనే పెట్టాలని నిబంధన ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సర్కారు తీరుపై రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతలకు ట్వీట్ చేయాలని పిలుపునిచ్చారు. పూడూరు మాజీ సర్పంచి లక్ష్మయ్య మాట్లాడుతూ..పొద్దునలేస్తే దేవుడిపేరుతో రాజకీయ చేసే బిజెపి నేతలు రామలింగేశ్వరస్వామి దేవాలయం విషయంలో ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే, బికజెపి ఎంపి, సిఎం ఒక్కటయ్యారనీ, అందుకే ఆ పార్టీల నాయకులు సప్పుడు చేయడం లేదని అన్నారు. దామగుండ పరిరక్షణ సమితి కన్వీనర్ గీత మాట్లాడుతూ..దామగుండం ఉద్యమాన్ని దేశవ్యాప్తపోరాటంగా మలుస్తామన్నారు. మానవ మనుగడకు ప్రమాదకర ప్రాజెక్టులు అవసరమా? అని ప్రశ్నించారు. తెలంగాణకు భవిష్యత్తులో జరిగే నష్టానికి వ్యతిరేకంగా పోరాడుతుంటే నిందలు మోపడం తగదన్నారు. ఎన్ఏపీఎమ్ నాయకులు మీరా సంఘమిత్ర మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా అంత పెద్ద ప్రాజెక్టుకు రెండుమూడు రోజుల్లో క్లియరెన్స్ సర్టిఫికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. దేవాదాయ భూములను చట్టవిరుద్ధంగా అటవీశాఖకు ఎలా మార్చారని నిలదీశారు. కార్యక్రమంలో ఝాన్సీ, బి విజయ, శాంతి, గిరిజ, దామగుండం జెఎసి నాయకులు సిద్ధార్థ్, సూర్య, ప్రసన్న, అనన్య, లిఖిత, రుచిత్, తదితరులు పాల్గొన్నారు.

హలో.. హలో.. ఆగండి..

- జివిపి పాయింట్ల వద్ద చెత్త వేస్తే సైరన్
- చెత్త సమస్య పరిష్కారానికి జిహెచ్ఎంసి ప్రయత్నం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హలో.. హలో.. ఆగండీ.. సిసి కెమెరాలో మీరు కనిపిస్తున్నారు.. చెత్త వేస్తే రూ.1000ఫైన్ పడుతుంది అంటూ నగరంలోని గార్బేజ్ వాల్నరబుల్ పాయింట్ల వద్ద ఏర్పాటు చేసిన మైక్‌లు హెచ్చరిస్తున్నాయి. జివాచ్ఎంసిని డస్ట్‌బిన్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలని అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. కొన్నిచోట్ల చెత్తను తొలగించినప్పటికీ తర్వాత చెత్త వేస్తుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. డస్ట్‌బిన్ ఫ్రీ సిటీ కావాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. నగరంలో ఇంటింటికీ చెత్త సేకరణ కోసం స్వచ్ఛ ఆటోలను ప్రవేశపెట్టినప్పటికీ వాటిపై మానిటరింగ్ లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో వినూత్న టెక్నాలజీని జీహెచ్ఎంసీ అమలు చేస్తోంది. ప్రజలు జీవీపీ వద్ద పదేపదే చెత్త వేయడం వల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, దీన్ని నివారించేందుకు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ చెత్త వేయడం మొదలైనప్పుడు సైరన్ లాంటి సౌండ్ వస్తుంది. ఈ విధానం వల్ల చెత్త వేయడాన్ని గుర్తించి అధికారులు జరిమానా విధించనున్నారు. ఈ విషయాలను బుధవారం ఎక్స్ వేదికగా జీహెచ్ఎంసీ పంచుకుంది.

ఎల్బీనగర్ జోన్ పరిధిలోని ఉప్పల్ సర్కిల్లోని 20 ప్రాంతాల్లో చెత్త వేస్తే సైరన్ వచ్చే విధంగా ఒక కంపెనీ తీసుకొచ్చిన ప్రాజెక్టును జీహెచ్ఎంసీ ప్రవేశపెట్టింది. చెత్త వేసే ప్రాంతంలో సిసి కెమెరా, మైక్ సెట్ అమర్చారు. ఎవరైనా అక్కడ చెత్త వేయడానికి వస్తే.. మీరు మాకు కనబడుతున్నారు.. ఇక్కడ చెత్త వేస్తే వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తామంటూ మైక్‌లో అనౌన్స్ వస్తుంది. నగరంలోని జివిపి పాయింట్లలో చెత్త వేయకుండా శానిటేషన్‌కు సంబంధించిన వర్కర్లను అక్కడే ఉంచినప్పటికీ చాలాచోట్ల చెత్త సమస్యలు తలెత్తుతున్నాయి. అలాంటిది కెమెరా, మైక్ ద్వారా అనౌన్స్‌మెంట్ ఇస్తే చెత్త సమస్యలు తీరుతాయా అని కొందరు నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా మైక్‌లో హలో హలో అనడంతో దారినపోయే వాహనదారులు పరేషాన్ అవుతున్నారు. ఏదేమైనా ఈ టెక్నాలజీ ఎంత వరకు సమస్యను పరిష్కరిస్తోందో చూడాల్సిందే.

భూ అక్రమ మార్పిడి కేసులో తహశీల్దార్ అరెస్ట్

- 14 రోజుల రిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా భూమిని అక్రమంగా మార్చిన కేసులో తహశీల్దార్ అరెస్టయ్యారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ జరిపి గతంలో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ తహశీల్దార్‌గా పనిచేసిన వజ్రాల జయశ్రీని బుధవారం హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు అరెస్టు చేశారు. అనంతరం ఆమెను సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్ ముందు హాజరుపరచగా.. 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు ఆమెను సబ్ జైలుకు తరలించారు. హుజూర్‌నగర్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం..

2019 ఫిబ్రవరి నుంచి 2020 మధ్య కాలంలో హుజూర్‌నగర్ తహశీల్దార్‌గా వి.జయశ్రీ పనిచేశారు. ఆమె, ధరణి కంప్యూటర్ ఆపరేటర్ జగదీశ్ కలిసి ఉన్నతాధికారులకు తెలియకుండా ప్రభుత్వ భూమిని ఇతరుల పేరున మార్చారు. బూరుగడ్డ హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని 16.30 గుంటల భూమిని పచ్చిపాల ప్రియాంక పేరున, 4.38 ఎకరాల భూమిని జగదీశ్ అక్క మడిపల్లి స్వప్న పేరున, హుజూర్‌నగర్ రెవెన్యూ పరిధిలో గల 14.36గుంటల భూమిని తల్లి ప్రియాంక పేరున.. మొత్తం 36.23 ఎకరాల భూమిని ఐఎల్ఆర్ఎంఎస్ పోర్టల్ ద్వారా బదలాయించారు. రూ.14,63,004 రైతుబంధు ద్వారా లబ్ధి పొందారు. ఈ విషయం ఇటీవల వెలుగులోకొచ్చింది. దాంతో కలెక్టర్ ఆపరేటర్ జగదీశ్‌ను ఉద్యోగం నుంచి తొలగించి విచారణకు ఆదేశించారు. జగదీశ్‌ను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసి జ్యుడీషియల్ డిమాండ్‌కు తరలించారు. బుధవారం జయశ్రీని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచ్చారు. సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్ ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో సబ్ జైలుకు తరలించారు. జయశ్రీ, జగదీశ్‌పై సెక్షన్ 220(బి), 406, 409, 420, 467, 468 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. తహసీల్దార్ జయశ్రీ ప్రస్తుతం అనుముల మండల తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. సీఐ వెంట హుజూర్‌నగర్ ఎస్ఐ ఉన్నారు.

చిరుతపులి సంచారంపై ప్రజల భయాందోళన

- గ్రామాన్ని సందర్శించిన దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచారంపై గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు చిరుతపులి ఆచూకీ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్ వడ్డేపల్లి గ్రామాన్ని సందర్శించి ప్రజల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డేపల్లి అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్టు రైతులు చెప్పడంతో అడవిలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. చిరుత పులి ఎప్పుడు ఒకే చోట నివాసం ఉండదని తరచూ తిరుగుతుంటుందని తెలిపారు. అడవికి దగ్గరగా వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు గొర్రెలు, మేకలు, పశువులను పొలాల వద్ద ఉంచకుండా ఇంటికి తోలుకొచ్చుకోవాలని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిరుత పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. పొలాల వద్దకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులెవరూ పొలాల చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట సెక్షన్ ఆఫీసర్లు హైమద్ హుస్సేన్, మల్లయ్య బీట్ ఆఫీసర్లు జహంగీర్, వేణు ఉన్నారు.

భర్తే కడతేర్చాడు

- అంగన్‌వాడీ టీచర్ హత్య కేసులోనిందితుడు అరెస్ట్
- సాగర్ కాలువలోకి నెట్టి ప్రమాదంగా చిత్రీకరణ
- వివరాలు వెల్లడించిన డిఎస్‌పి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అనుమానం ప్రాణం తీసేంతలా మారింది.. భార్యను కాలువలోకి తోసేసి హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరించిన భర్తను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డిఎస్‌పి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. వేములపల్లి మండలంలోని ఆమనగల్ గ్రామపంచాయతీ రావువారిగూడెం గ్రామానికి చెందిన పేరబోయిన సైదులు 15 ఏళ్ల కిందట మిర్యాలగూడకు చెందిన కుమ్మరి అనూష (35)ను ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. అనూష గ్రామంలో అంగన్వాడీ టీచర్‌గా పని చేస్తూనే కామేపల్లిగూడెం అంగన్వాడీ ఇన్‌చార్జి టీచర్‌గా విధులు నిర్వహించేవారు. భార్యపై సైదులు అనుమానం వ్యక్తం చేస్తుండడంతో కొన్నేళ్లుగా ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగాయి. ఈ క్రమంలో ప్లాన్ ప్రకారం ఈ నెల 5వ తేదీన కామేపల్లిగూడెంలో అంగన్వాడీలో విధులు నిర్వర్తిస్తున్న భార్య వద్దకు వెళ్లి ఇంటికి వెళ్దామని బైక్‌పై ఎక్కించుకున్నాడు. మార్గమధ్యలో రావులపెంట సమీపంలోకి రాగానే సాగర్ ఎడమ కాలువగట్టుపై భార్యతో గొడవపడ్డాడు. ఆమెపై చేయి చేసుకొని కాలువలోకి నెట్టేశాడు. వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో కాలువలో అనూష గల్లంతైంది. ఆ తర్వాత సైదులు తన బైక్‌ని కాలువలో పడేశాడు. తానూ కాలువలో దూకాడు.. ప్రమాదవశాత్తు బైక్‌తోపాటు ఇద్దరూ కాలువలో పడినట్టు నమ్మించే ప్రయత్నం చేశాడు. అనూష మృతదేహం కోసం గాలించగా బుధవారం పొనుగోడు సమీపంలోని చెరువులో లభ్యమైంది. అనూష తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. పోలీసులు సైదులును అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో భార్యను తానే హత్య చేసినట్టు ఒప్పుకున్నాడు. బైక్, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సిఐ వీరబాబు పర్యవేక్షణలో ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు దర్యాప్తు చేశారని డిఎస్‌పి తెలిపారు.

మల్లారెడ్డి 'పెండ్లి' రాజకీయం

- టిడిపిలో బెర్తు దక్కేన ?

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి నిత్యం వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా తన మనవరాలి పెండ్లి పేర తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిశారు. ఈ సందర్భంగా మనవరాలి పెండ్లికి ఇద్దరు సిఎంలను ఆహ్వానించారు. ఇదంతా ఒక పార్శ్వంలో చూస్తే సాధారణ విషయంగానే కనిపిస్తుంది. కాగా రాజకీయ విశ్లేషకుల నుంచి మరోరకమైన వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి మనవరాలి పెండ్లి పత్రికలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఇచ్చే పేర రాజకీయం కూడా నడిచిందనే ప్రచారం జరుగుతున్నది. టిడిపిలో చేరేందుకు హైదరాబాద్ మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ఎపి సిఎం చంద్రబాబును కలిసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఉన్న తీగల, మళ్లీ టిడిపిలోకి వెళ్లేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే చంద్రబాబు అనుమతి అడిగారు. ఆయన తరువాత మట్లాడదామని విషయాన్ని దాటవేసినట్టు తెలిసింది. అలాగే మాజీ మంత్రి మల్లారెడ్డి విషయంలో మాత్రం విస్తృతంగా చర్చ జరుగుతున్నది. ఇటు టిడిపితోపాటు అటు బిఆర్ఎస్‌లోనూ ఇదే చర్చ కొనసాగుతున్నది. చంద్రబాబు, రేవంత్‌రెడ్డిని మల్లారెడ్డి ఎందుకు కలవాల్సి వచ్చిందంటూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆరా తీసినట్టు సమాచారం. పెండ్లి పత్రిక పేరుతో ఆయన కలిసినా అంతర్గత విషయాలు వేరే ఏమైనా ఉన్నాయా ? అనే కోణంలో సమాలోచనలు చేస్తున్నారని అంటున్నవారూ లేకపోలేదు. కొందరు నేతలతో మల్లారెడ్డి విషయమై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారనే ప్రచారం బిఆర్ఎస్‌లో జరుగుతున్నది. గతంలో మల్లారెడ్డి మల్కాజ్‌గిరి నుంచి టిడిపి టికెట్‌పై ఎంపీగా గెలిచిన సంగతి తెలిసిందే. టిడిపిలో ఉన్నప్పటి నుంచే మల్లారెడ్డికి ప్రస్తుత సిఎం రేవంత్‌తో పొసగేది కాదు. అనంతరం ఆ విభేదాలు మరింత ముదిరాయి. ఇప్పుడు ఉప్పు నిప్పులా పరిస్థితి తయారైన విషయం విదితమే. అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లో మల్లారెడ్డికి సిఎం అసలు అపాయింట్‌మెంటు సైతం ఇవ్వలేదు. ఆయన కాలేజీకి చెందిన భవనాలను అక్రమ నిర్మాణాలంటూ అధికారులు సైతం కూల్చివేశారు. ఈనేపథ్యంలో చంద్రబాబుతో మంత్రాంగం నడిపి రేవంత్‌తో సాన్నిహిత్యం పెంచుకునే ప్రయత్నంలో మల్లారెడ్డి ఉన్నట్టు తెలిసింది. అంతేగాక ప్రస్తుతం టిడిపి తెలంగాణ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. కాసాని జ్ఞానేశ్వర్ వెళ్లిన తర్వాత ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు. ఆ పదవి కోసం ఇటు మల్లారెడ్డి, అటు తీగల కృష్ణారెడ్డి ప్రయత్నిస్తున్నారనే రాజకీయ వాఖ్యానాలు వస్తున్నాయి. ఇప్పటికే ఆ పార్టీలో ఉన్న పొలిట్‌బ్యూరో సభ్యులు అర్వింద్‌కుమార్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, తెలుగు మహిళ అధ్యక్షులు జ్యోత్స్న ప్రయత్నిస్తున్నారు. అయితే పార్టీ కోసం భారీగా ఖర్చు పెట్టి హల్‌చల్ చేయగలిగిన వ్యక్తి కోసం చంద్రబాబు అన్వేషిస్తున్నారు. ఈ విషయం చంద్రబాబుకు కత్తిమీద సాముగా మారింది. దాదాపు ఏడాదిగా ఈ పదవికి నేతను ఎంపిక చేయలేదు. బయటి నేతలను ఎంపిక చేస్తే ఇప్పటికే పార్టీలో ఉన్న నాయకుల నుంచి సహకారం అందే అవకాశాలు తక్కువ. గతంలో కాసాని జ్ఞానేశ్వర్ విషయంలో ఇదే జరిగింది. మళ్లీ అలాంటి పొరపాటే చేస్తే పార్టీ ఉనికి ప్రమాదంలో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఎన్‌టిఆర్ భవన్‌లో చర్చోపచర్చలు సాగుతున్నాయి. గతంలో పార్టీలో ఉండి బయటకు వెళ్లిన మల్లారెడ్డి, కృష్ణారెడ్డిని పార్టీలోకి తీసుకునే విషయంలో చంద్రబాబు ఇతమిద్ధంగా ఒక నిర్ణయానికి రాలేదు. కృష్ణారెడ్డి అడిగినా వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇవ్వకపోవడమే ఇందుకు నిదర్శనంగా పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

అనుమతిలేని నిర్మాణం కూల్చివేత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గౌతమినగర్‌లో అనుమతి లేని కట్టడాన్ని రామగుండం నగర సంస్థ కూల్చివేసింది. గౌతమి నగర్‌లోని ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీలో పర్లపెల్లి సందీప్ నిర్మిస్తున్న అనధికార కట్టడాన్ని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, కమిషనర్ అరుణశ్రీ ఆదేశాలతో రామగుండం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది బుధవారం ఉదయం కూల్చేసింది. నోటీస్ జారీ చేసినప్పటికీ సదరు యజమాని స్పందించలేదని పట్టణ ప్రణాళికా విభాగం ఎసిపి శ్రీధర్ ప్రసాద్, టిపిఎస్ నవీన్ తెలిపారు. నగర పాలక సంస్థ అనుమతి పొందిన తరువాతనే భవన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

కుల, మతాలకు అతీతమైందే బతుకమ్మ పండుగ : మల్లు లక్ష్మి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కుల,మతాలకు అతీతమైందే బతుకమ్మ పండుగని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య పార్కులో బతుకమ్మ సంబురాలు జరిపారు. మహిళలకు ఇష్టమైన పండుగనీ, పకృతిలో లభించే పూలతో పేర్చి, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఆడుకునేదే ఈ పండుగన్నారు. ఇది మన సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసేదని చెప్పారు. బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఆర్ అరుణ జ్యోతి ఉపాధ్యక్షులు ఎం వినోద, పి శశికళ తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి ఉపన్యాస శిక్షణ వర్క్‌షాప్

ప్రజాశక్తి - హైదరాబాద్

నాలుగు రోజుల పాటు ఉపన్యాస శిక్షణ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మీడియా జంక్షన్ ప్రకటించింది. ముషీరాబాద్‌లోని తమ కార్యాలయంలో అక్టోబర్ 17 నుండి 20 వరకు దీన్ని నిర్వహించనున్నట్లు పేర్కొంది. పబ్లిక్ స్పీకింగ్‌లో దాదాపు రెండు దశాబ్దాల అనుభవం కలిగిన రామచంద్రం శిక్షణ ఇవ్వనున్నారని వెల్లడించింది. ఇందులో రాజకీయవేత్తలు, వ్యాపారస్తులు, స్టార్టప్ లీడర్లు, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు, మార్కెటింగ్ సిబ్బంది తదితరులు తమ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొంది. ఆసక్తి కలిగిన వారు 9848842471 నెంబర్‌ను సంప్రదించగలరని సూచించింది.

చట్టసభల్లో ఆయన ఉండడం అవసరం

- ప్రభుత్వ, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నర్సిరెడ్డిది కీలక పాత్ర
- ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి తీవ్ర కృషి
- అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలి
- టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి
- పలు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ టిఎస్ యుటిఎఫ్ అభ్యర్థిగా మరోసారి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని, చట్టసభల్లో ఆయన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి అన్నారు. ఖమ్మంలోని యుటిఎఫ్ భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఐదున్నరేళ్లుగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యారంగం, ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిలాంటి వారు చట్టసభల్లో ఉండడం అవసరమని చెప్పారు. ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై గతంలో నల్లగొండ నుంచి హైదరాబాదు వరకు పాదయాత్ర నిర్వహించి సమస్యల తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కృషి చేశారన్నారు.

2018 పిఆర్‌సి సందర్భంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకూ 30% వేతనాల పెంపులో నర్సిరెడ్డి కీలక భూమిక వహించారన్నారు. కెజిబివిలు, రెసిడెన్షియల్, మోడల్ స్కూల్స్‌లోని సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఉపాధ్యాయులకు తొమ్మిదేళ్ల ప్రమోషన్స్, ఆరేళ్లుగా బదిలీలు లేని సందర్భంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రికి, విద్యాశాఖ అధికారులకు పదే పదే విన్నవించడంతోపాటు ఎన్‌సిటిఇ అధికారులతో మాట్లాడి "టెట్"తో పాటు, ప్రమోషన్ల కల్పనలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. అలాంటి వ్యక్తిని మరోసారి గెలిపించి శాసనమండలికి పంపించేందుకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు సహకరించాలని కోరారు.

సమష్టి శక్తిగానే సమస్యల పరిష్కారం : అలుగుబెల్లి

తాను వ్యక్తిగా కాకుండా సమిష్టి శక్తిగానే సమస్యల పరిష్కారానికి కృషి చేశానని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఐదున్నర సంవత్సరాలుగా విద్యారంగం, ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలోనూ, పోరాటాల ద్వారా శక్తి మేరకు కృషి చేశానని తెలిపారు. భవిష్యత్‌లో అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్‌లో టైం టేబుల్ మార్పు, కేర్ టేకర్ల నియామకంపై పోరాడుతానన్నారు. కెజిబివి సిబ్బంది రెగ్యులరైజేషన్, వారికి కనీస వేతన స్కేల్ కోసం, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల ప్రమోషన్లు, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టుల మంజూరు, డిఇఒ, డిప్యూటీ ఇఒ ఎంఇఒ ప్రమోషన్ల కోసం కృషి చేస్తానన్నారు. మిగిలిన కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులైజేషన్ కోసం పాటుపడతానన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పలు సంఘాల మద్దతు

నర్సిరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ పలు సంఘాలు మద్దతు తెలిపాయి. యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ లోథ్, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామారావు, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లివింగ్ స్టన్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యల్లయ్య, మైనార్టీ గురుకులాల బాధ్యులు శేషగిరి, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు వినోద్ కుమార్, మల్లయ్య, మోడల్ స్కూల్స్ పాఠశాలల నాయకులు కె నాగరాజు మద్దతు ప్రకటించారు. సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు చిలుక రాములు, దుర్గాభవాని, జిల్లా నాయకులు జివి నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, నంది కృష్ణ, బుర్రి వెంకన్న, వల్లంకొండ రాంబాబు, షేక్ రంజాన్, షేక్ ఉద్దండు షరీఫ్, డి నాగేశ్వరరావు, ఎ సుధాకర్, టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మంగ్యానాయక్, బన్సీలాల్, బాబురావు, పుట్టా .శ్రీనివాసరావు, జితేష్, క్రాంతికుమార్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు సయ్యద్ జియావుద్దీన్, బండి నరసింహారావు పాల్గొన్నారు.

టిజి జెఎల్ఎ 475 సంపూర్ణ మద్దతు

మరోసారి టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయబోతున్న నర్సిరెడ్డికి తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి శ్రీనివాస్, కొప్పిశెట్టి సురేష్ మీడియాతో మాట్లాడుతూ.. నర్సిరెడ్డి విజయానికి సంపూర్ణంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.